# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in   ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి : 02   సంచిక : 199   ఆదివారం 29- 03 - 2026   పేజిలు : 8   వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**




**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: **98497 07349**

## తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్

**అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రజా రాజధాని అమరావతి అని.. తీర్మానం ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇకపై రాజధాని అమరావతికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. శాతవాహనులు అమరావతి నుంచే పాలన సాగించారని గుర్తుచేశారు. ఆ కాలం నాటి అమరావతి విశేషాలను బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచారని ముఖ్యమంత్రి తెలిపారు.

**సమన్యాయం కోరాం...**

తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని.. టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. విభజన సమయంలో సమన్యాయం కోసం తాము కోరినట్లు చంద్రబాబు చెప్పారు. ఆనాడు పార్లమెంట్‌లో జగన్ కనిపించకుండా దాక్కున్నారని విమర్శించారు. విభజన తర్వాత ఏపీలో కార్యాలయాలు లేవని, బస్సులో ఉండి పరిపాలన చేశామని ఆయన వెల్లడించారు. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలను కేవలం 9 నెలల్లోనే పూర్తి చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**అదే నా సంకల్పం...**

సింగపూర్ సహకారంతో ఆ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరామని సీఎం తెలిపారు. 'ముందు దేశం బాగుండాలి.. అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి' అని అన్నారు. తెలుగు వాళ్లకు చెందిన హైదరాబాద్, అమరావతి తొలి రెండు స్థానాల్లో ఉండాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. విజయవాడ- గుంటూరు మధ్య రాజధాని పెట్టాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు.

**ఆ రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం..**

ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి రాజధాని అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తామని



చెప్పారని.. కానీ రోజుకో మాట మార్చేసి ఊసరవెల్లి రాజకీయాలు చేశారని సీఎం విమర్శించారు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేశారన్నారు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చని.. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులను సంప్రదించగా 58 రోజుల్లో 34 వేల ఎకరాలను రాజధాని కోసం ఇచ్చేశారన్నారు. రాజధానికి, రాష్ట్రానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని సీఎం తెలిపారు. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వక్తులు తోటలకు నిప్పు పెట్టారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకుకు ఈమెయిళ్లు పెట్టారని ఫైర్ అయ్యారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని... అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



## అమరావతి ఉద్యమంలో మహిళల పోరాటంపై హోంమంత్రి ప్రశంసలు

**అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతి శాతకర్ణి పాలనలో మహిళలకు ఎంతో గౌరవం దక్కిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాసనసభలో హోంమంత్రి మాట్లాడుతూ... అమరావతిని వైసీపీ వారు 'వేశ్యల రాజధాని' అని అవమానకరంగా వ్యాఖ్యానించడం ఎంతో బాధించిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా అమరావతి రైతులు 1631 రోజుల పాటు పోరాడారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇది అత్యంత సుదీర్ఘ కాలం జరిగిన పోరాటం అని వివరించారు. ఈ ఉద్యమంలో చంటి బిడ్డలను ఎత్తుకుని, గర్భిణిలు, వృద్ధ మహిళలు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాడారని హోంమంత్రి గుర్తు చేశారు.

ఆనాటి రైతులు చేసిన ఆ మహా పోరాటాన్ని కొనసాగించేలా ఈనాటి అసెంబ్లీ తీర్మానం ఉంటుందని అనిత అన్నారు. అమరావతిని కాపాడుకున్న ఈ చరిత్ర భావితరాలకు తెలియాలన్నారు. ఉద్యమ సమయంలో మహిళలపై పోలీసులు దాడి చేశారని, వారిని కొట్టారని, జుట్టు పట్టుకుని లాక్కెళ్లారని, బూటుకాళ్లతో తన్నారని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నప్పటికీ పోలీసులు అడ్డుకుని ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మహిళలు కట్టుకున్న చీరలపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని అనిత ఆరోపించారు.

మహిళల పోరాటానికి మద్దతు ఇచ్చిన వారి ఆర్థిక మూలాలను

2 లో



### మీరు రావద్దు, ప్రధాని పదవి పోతుందన్నారు..

## నొయిడా సెంటిమెంట్‌పై మోదీ

**నొయిడా:, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా నొయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని శనివారంనాడు ప్రారంభించారు. గత పాలకులు మూఢనమ్మకాలతో నొయిడా అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శించారు. నొయిడాలో పర్యటిస్తే అది నాయకుల కెరీర్‌కు అపశకునంగా మారుతుందనే ప్రచారం చాలా కాలంగా ఉందని, అయితే తాను మాత్రం దీనిని పట్టించుకోలేదని చెప్పారు.

మూఢనమ్మకాల కారణంగానే నొయిడాను నాయకులు పట్టించుకోలేదు. గత పాలకులు ఇక్కడకు వస్తే పదవి కోల్పోతామని భయపడుతుండేవారు. అందుకే నొయిడాకు రావడం మానేశారు' అని మోదీ చెప్పారు. తనకు వ్యక్తిగతంగా ఎదురైన అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు.

2 లో

## ఏపీకి అమరావతి మాత్రమే రాజధాని.. తేల్చి చెప్పిన డిప్యూటీ సీఎం పవన్..



**అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ..

2 లో



## జగన్ పై పయ్యావుల ఫైర్

**అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాటలు మోసం, కుట్ర, నయవంచనకు ప్రతిరూపంగా కనిపిస్తున్నాయని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జగన్‌కు అధికారం తప్ప ప్రజల ఆకాంక్షలు కనిపించవంటూ మండిపడ్డారు. తెలుగుజాతికి చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలో తమలాంటి వారు ఆ సభలో ఉన్నారని, తెలుగుజాతి బాగుండాలని చంద్రబాబు పడిన

2 లో

## మంత్రి లోకేశ్ కీలక ప్రకటన


**అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత ఐదేళ్లుగా అనిశ్చితిగా ఉన్న రాజధాని అంశం ఇప్పుడు ఒక నిర్ణయాత్మక దశకు చేరుకుంది. అమరావతిని ఏకైక రాజధానిగా సుస్థిరపరిచే దిశలో కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి తిరుగులేని చట్టబద్ధత కల్పించడమే లక్ష్యంగా ఢిల్లీ వేదికగా రాజకీయ వ్యూహం సిద్ధమైంది. ఈ క్రమంలోనే రాజధాని అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక బిల్లును కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మంత్రి నారా



లోకేష్ మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. 'అమరావతి రాజధాని బిల్లు నేడు ఢిల్లీకి చేరుకుంటుంది. ఏప్రిల్ 1వ తేదీన కేంద్ర మంత్రివర్గం ఈ బిల్లుపై చర్చించి, ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఏప్రిల్ 2వ తేదీన ఈ కీలక బిల్లును పార్లమెంట్‌లో

2 లో



## అమరావతికి చట్టబద్ధత తీర్మానాన్ని కేంద్రానికి పంపిన ఏపీ సర్కార్

**అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆమోదించిన ఏకగ్రీవ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం(ఆ్రూ +శీజ్) ఢిల్లీకి పంపించింది. కేంద్ర హోం శాఖ మంత్రి, రాజ్యసభ చైర్మన్, లోక్‌సభ స్పీకర్‌కు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీర్మానాన్ని పంపించారు. అలాగే కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఏపీ చీఫ్ సెక్రటరీకి తీర్మానం కాపీని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పంపారు. ఈ తీర్మానాన్ని మెయిల్ ద్వారా పంపడంతో పాటు, నేరుగా ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారి ద్వారా ఢిల్లీకి పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రోజు సాయంత్రానికి ఢిల్లీకి తీర్మానాన్ని పంపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడమే కాకుండా భవిష్యత్తులో ఎవరు వచ్చినా కూడా అమరావతిని మార్చే అవకాశం లేకుండా చేసే ఉద్దేశంతోనే 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని సవరిస్తూ ఏపీ శాసనసభ ఈరోజు ఏకగ్రీవ తీర్మానం చేసింది.

## మీరు రావద్దు, ప్రధాని పదవి పోతుందన్నారు.. నొయిడా సెంటిమెంట్‌పై మోదీ

'నాకు గుర్తుంది. సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నొయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. దీంతో సీఎం ఆందోళన చెందారు. కార్యక్రమానికి ఆయన దూరంగా ఉండటమే కాకుండా నన్ను కూడా రావద్దని చెప్పారు. మోదీజీ... నొయిడా వెళ్లకండి.. ఇప్పుడే మీరు ప్రధానమంత్రి అయ్యారని సూచించారు. అయితే నేను నొయిడా ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తానని, అదే తనకు దీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశం ఇస్తుందని ఆయనతో చెప్పాను' అని మోదీ తెలిపారు. ఒకప్పుడు నాయకులు వదిలేసిన ఈ ప్రాంతమే ఇప్పుడు ప్రపంచ నాయకులను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉందని, స్వయం సమృద్ధి, నిర్భర భారత్‌కు గర్వకారణంగా నిలిచిందని ప్రధాని ప్రశంసించారు.

నొయిడా శాపం...?

అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి నొయిడా వెళ్లి వస్తే పదవి కోల్పోతారని మూఢనమ్మకం ఒకటి మూడు దశాబ్దాలుగా కొనసాగుతోంది. 1988లో ముఖ్యమంత్రి వీర బహదూర్ సింగ్ నొయిడా వెళ్లి తిరిగి వచ్చిన కొద్దిరోజులకే తన పదవిని కోల్పోయారు. నొయిడాకు వెళ్లివచ్చిన తర్వాత పదవి కోల్పోయిన వారిలో 1989లో ఎన్డీ తివారీ, 1995లో ములాయం సింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ ఉన్నారు. యూపీ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ సైతం నొయిడా-ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ ఫ్లైవేను నొయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించారు. 2013లో ఆసియన్ డవలప్‌మెంట్ బ్యాంక్ సమ్మిట్ నొయిడాలో జరిగినప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ మాత్రం సమ్మిట్‌కు గైర్హాజరయ్యారు. అయితే ఈ మూఢనమ్మకాలను యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎట్టకేలకు బ్రేక్ చేశారు. 2017లో అధికారంలో వచ్చినప్పటి నుంచి నొయిడాకు డజనుకు పైగా పర్యటనలు జరిపారు. 2022లో వరుసగా రెండోసారి సీఎంగా గెలిచారు.

## ఏపీకి అమరావతి మాత్రమే రాజధాని.. తేల్చి చెప్పిన డిప్యూటీ సీఎం పవన్..

'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమరావతి ఉద్యమంలో మహిళల పోరాటంపై హోంమంత్రి ప్రశంసలు

దెబ్బతీశారని హోంమంత్రి మండిపడ్డారు. రైతులు పాదయాత్రలో భోజనం చేసే సమయంలో టెంట్లు కూల్చివేశారన్నారు. దీంతో మట్టిలో, రోడ్లపై కూర్చుని రైతులు అన్నం తినాల్సిన దారుణ పరిస్థితులు సృష్టించారని విమర్శించారు. ఇలాంటి అనేక దారుణాల నుంచి అమరావతిని మళ్లీ సాధించుకున్నామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కూడా అమరావతికి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళా రైతుల ఉద్యమాన్ని గుర్తు చేసుకుని ఈరోజు అసెంబ్లీలో అమరావతి తీర్మానానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## పాలీసెట్, ఎంసెట్‌లకు ఉచిత శిక్షణ

### తులసి ఎడ్యుకేషనల్ - గైడెన్స్ ట్రస్ట్ ముందడుగు



**చీరాల, మార్చి 28 (క్రైమ్ కౌంటర్):** చీరాలలో తులసి ఎడ్యుకేషనల్ ఐ గైడెన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు ట్రస్ట్ అధినేత డాక్టర్ కర్పూరపు మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2012 సంవత్సరంలో స్థాపించబడిన ఈ ట్రస్ట్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్, ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి ఈ సేవలను అందిస్తున్నామని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పరిమితం చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్‌లో విద్యార్థులకు పూర్తి సమయ శిక్షణ అందించడంతో పాటు, శిక్షణ సమయంలో మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా, పరీక్షల్లో మెరుగైన ర్యాంకులు సాధించిన వారికి, ముఖ్యంగా 10,000 లోపు ర్యాంక్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని చెప్పారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, తండ్రి లేని కుటుంబాల విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్తి వివరాల కోసం 7993085749 నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు.

## మంత్రి లోకేశ్ కీలక ప్రకటన

ప్రవేశపెడతారు. అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ సభ్యులు హాజరు కాలేదు. కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, వారు ప్రజల గొంతుకను వినిపించడంలో విఫలమవుతున్నారు. అసెంబ్లీలోనే బిల్లును ఎదుర్కోవాల్సిన బాధ్యత వైసీపీపై ఉంది. కానీ వారు సభకు రాకపోవడం చూస్తుంటే అమరావతిపై వారికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు వైసీపీ ఎంపీలు ఏం చేస్తారో చూడాలి. 'బ్లూ బుక్' నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికీ ప్రోటోకాల్ ఇవ్వాల్సిందే. గత ప్రభుత్వంలో చంద్రబాబు పాదయాత్ర చేసినప్పుడు జగన్ చేసిన వ్యాఖ్యలు మర్చిపోలేదు. సినిమా చూపిస్తా.. అన్న జగన్ సినిమా ఎలా ఆడిందో రాష్ట్ర ప్రజలకు తెలుసు. వైసీపీకి ఉన్న 11 సంఖ్యను దృష్టిలో ఉంచుకొని సరిగ్గా ఉదయం 11 గంటలకు ముహూర్తం చూసి మరీ అసెంబ్లీలో రాజధానిపై తీర్మానాన్ని ప్రవేశపెట్టాం' అని లోకేశ్ అన్నారు.

ఇది చారిత్రక తీర్మాణం.. మంత్రి నారాయణ భావోద్వేగం..

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ తర్వాత రాష్ట్రానికి ఎదురైన అతిపెద్ద సవాలు రాజధాని నిర్మాణం. రాష్ట్ర విభజన సమయంలో అప్పటి పాలకులు ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారంటూ మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధాని అంశంపై అసెంబ్లీలో ప్రసంగిస్తూ.. విభజన నాటి ఛేదు జ్ఞాపకాలను, అమరావతి ఎంపిక వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను విశ్లేషించారు.

మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'రాష్ట్రాన్ని విడగొట్టినప్పుడు ఏపీకి కనీసం ఒక రాజధాని నగరం లేకుండా చేశారు. విభజన చట్టం ప్రకారం పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కేటాయించినప్పటికీ, సొంత గడ్డపై పరిపాలన సాగించాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నాం. అప్పట్లో రాజధాని ఎంపిక కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిటీ రాష్ట్రమంతా పర్యటించి ప్రజలు అభిప్రాయాలు సేకరించింది. కమిటీ సేకరించిన అభిప్రాయాలలో మెజారిటీ ప్రజలు విజయవాడ-గుంటూరు మధ్యే రాజధాని ఉండాలని కోరుకున్నారు. రాష్ట్రానికి మధ్యలో ఉండటం, పోర్టులకు, జాతీయ రహదారికి దగ్గరగా ఉండేలా చూశాం. రాజధానికి సరిపడా భూమి లేకపోవటంతో భూ సమీకరణకు వెళ్లాం. కానీ, ప్రతిపక్ష నేతలు ఇక్కడ రాజధాని వద్దని ప్రజల్ని రెచ్చగొట్టారు. భూకంపాలు, ముంపు, భూమి పనికిరాని తప్పుడు ప్రచారాలు చేశారు. కొంతమంది రైతుల పొలాలు తగులబెట్టి భయపెట్టారు. అన్ని వర్గాల ఆకాంక్షలను గౌరవిస్తూ ఈ ప్రాంతాన్ని ఖరారు చేశాం' అని అన్నారు.

అమరావతిని మూడుముక్కలాట చేసిన జగన్..

అమరావతి రాజధాని తీర్మానంపై మంత్రి సవిత మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఒక ముఖ్యమైన అడుగు పడింది. విభజన జరిగిన తర్వాత మనకు కూర్చోడానికి కుర్చీ కూడా లేకపోయింది. అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా నిర్ధారిస్తూ, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో మార్పులు చేయాలని కోరుతూ ప్రభుత్వం తీర్మానాన్ని ఆమోదించింది. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా రాజధానిని మార్చడం సాధ్యం కాదు. సీఎం చంద్రబాబు కోరిన వెంటనే ఈ ప్రాంత రైతులు 34 వేల ఎకరాలు రాష్ట్రం కోసం, రాజధాని కోసం త్యాగం చేశారు. గత పాలకులు మూడు ముక్కలాటతో రాజధానిని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. అందరి కలలు నెరవేరబోతున్నాయి.. ఇదొక చారిత్రక నిర్ణయం' అని అన్నారు.

తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్లు దోచాడు..

అమరావతి రాజధాని తీర్మానంపై మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ..'కోడి పిల్లల్ని మార్చినట్లు ఏపీకి రాజధానులు మారుతున్నాయి. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా పోయింది.తెలుగుజాతి గౌరవంగా తలెత్తుకోవాలంటే చంద్రబాబు రావాలని ప్రజలు భావించారు. 2019లో ప్రజలు తప్పు చేశారని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నారు. 2014-19 ఏపీకి స్వర్ణయుగం లాంటిది. అయినా ఓడించారు. అసెంబ్లీలో చర్చ పెట్టి అమరావతిలో అవినీతి గురించి మాట్లాడారు. తెలుగు జాతికి అన్యాయం చేయొద్దని మేం నెత్తి నోరు కొట్టుకున్నాం. దక్షిణాఫ్రికాలో మూడు రాజధానులున్నాయని ఏపికి 3రాజధానులు చేశారు.

అసెంబ్లీలో సంఖ్యా బలం తక్కువగా ఉన్న 3రాజధానులకు వ్యతిరేకంగా పోరాడాం, మమ్మల్ని సభ నుంచి సస్పెండ్ చేశారు. రాష్ట్రానికి రాజధాని ఉండాలి.. అప్పుడు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని సీఎం చంద్రబాబు భావించారు. ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్న చంద్రబాబు, పవన్ కు మద్దతివ్వాలి, అమరావతి తీర్మానికి తెలుగు ప్రజలందరి తరపున స్వాగతిస్తున్నా' అని అన్నారు.

## జగన్ పై పయ్యావుల ఫైర్

తపన తాము చూశామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఎప్పుడూ నిబ్బరం కోల్పోలేదని తెలిపారు.

ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎంగా ఉండి కూడా బస్సులో పడుకున్నారు. ఈ కార్యాలయాన్ని సీఎం కార్యాలయంగా చేసుకుని పని చేశారు. 53 సంవత్సరాలు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న వ్యక్తి చంద్రబాబు. అవతల వైపు ఎంతమంది మారినా.. ఇటువైపు చంద్రబాబు ఒక్కరే నిలబడ్డారు. రాష్ట్రం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. 1995-2004 మధ్య చంద్రబాబు తెచ్చిన 63 ప్రాజెక్టుల్లో.. 2004 తర్వాత వైఎస్ 62 ప్రాజెక్టులను కొనసాగించారు. కానీ, జగన్ మాత్రం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలన్నింటినీ తిరగదోడారు'.. 'జగన్ సొంతంగా ఒక్క ప్రాజెక్టు తెచ్చింది లేదు. ఒక్క ఇటుక పెట్టి పని చేసింది లేదు. రాష్ట్రం ఒక్కటిగా ఉండాలని ప్రజలు చేసిన పోరాటం మా కళ్ల ముందు ఉంది. విభజన కష్టాలతో ఉన్న సమయంలో నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం మేం పని చేశాం. కానీ జగన్ మాత్రం ఎలా ఆలోచించారో ఈ వీడియోల ద్వారా ప్రజలు చూశారు. జగన్ 3 రాజధానులకు అప్పటి సభ్యులు చప్పట్లు కొట్టారు. కేవలం బటన్ నొక్కడంతోనే ప్రజల బతుకులు సాగాలని జగన్ కోరుకున్నారు. సింగపూర్ మాస్టర్ ప్లాన్‌తో లక్షన్నర ఉద్యోగాలు వస్తాయి. జగన్ మాత్రం పురిట్లో బిడ్డను చంపినట్లు అమరావతిని చంపాలని చూశారు'..

'చంద్రబాబు, పవన్ కల్యాణ్ అమరావతిని నిలబెట్టేందుకు కృషి చేశారు. వైసీపీ నేతలు ఓ వైపు రాజదాని కావాలంటారు.. మరోవైపు అమరావతిలోనే ఖర్చు చేస్తున్నారని ప్రచారం చేస్తారు. రాజధాని అంటే కేవలం నాలుగు భవనాలు కాదు. రాజధాని గ్రోత్ ఇంజిన్‌లా ఉండాలని చంద్రబాబు భావించారు. హైదరాబాద్ విషయంలో ఇదే విషయం రుజువైంది. అదే తరహా నగరం ఏపీ రాజధానిగా ఉండాలని చంద్రబాబు భావించారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలోని యువకులకు సైతం మాకు మంచి రాజధాని ఉందనుకునేలా చేశారు. రెండున్నరేళ్లపాటు అమరావతి నిర్మాణ పనులు పరుగులు తీశాయి' అని అన్నారు.

## జూన్ 13 నాటికి పాఠశాలల పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** పల్నాడు జిల్లాలో "మనబడి మన భవిష్యత్" కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తక్కువ మరమ్మతులు అవసరం ఉండి త్వరగా అందుబాటులోకి వచ్చే తరగతి గదులు మరియు టాయిలెట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి "100 రోజులు – – 100 తరగతి గదులు" గా నామకరణం చేస్తూ జూన్ 13న ?పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయిన తరగతి గదులు మరుగుదొడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట మరియు అత్యవసరమైన మరమ్మతులు, అవసరమైన జిల్లా పరిషత్ హైస్కూళ్ల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ మనోజ్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె. రామారావు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాక్ ఇంకా ఉగ్రవాద సంస్థలకు షెల్టర్ ఇస్తోంది..

### భారత్‌కు అమెరికా నివేదిక హెచ్చరిక..



**న్యూఢిల్లీ, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమెరికాకు చెందిన కాంగ్రేషనల్ రీసెర్చ్ సర్వీస్ విడుదల చేసిన రిపోర్టులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. పాకిస్థాన్ ఇప్పటి కూడా పెద్ద సంఖ్యలో ఉగ్రవాద గ్రూపులకు ఆశ్రయం ఇస్తోందని.. ఇండియాను, కాశ్మీర్‌ను టార్గెట్ చేసుకున్న ఉగ్రవాద సంస్థలకు కూడా పాకిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఆ రిపోర్టు తెలిపింది. ఏళ్ల పాటు మిలటరీ ఆపరేషన్లు, విధానపరమైన చర్యలు తీసుకుంటున్నా కూడా ఉగ్రవాద గ్రూపులు ఇంకా పాకిస్థాన్ మట్టినుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాయన్న విషయాన్ని కాంగ్రేషనల్ రీసెర్చ్ సర్వీస్ రిపోర్టు నొక్కి చెప్పింది. కాంగ్రేషనల్ రీసెర్చ్ సర్వీస్ రిపోర్టు ప్రకారం.. 2008 ముంబై దాడులకు కారణమైన లష్కర్ ఈ తోయిబా, 2001లో పార్లమెంట్‌పై దాడి చేసిన జైషే ఈ మహ్మద్ ఉగ్రవాద గ్రూపులు ఇంకా యాక్టివ్‌లోనే ఉన్నాయి. పాకిస్థాన్ నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఉగ్రవాదంతో అత్యంత ఎక్కువగా ప్రభావితం అయిన దేశం పాకిస్థాన్. ఉగ్రవాద సంస్థల్లో ఎక్కువ శాతం ఇస్లామిస్ట్ ఎక్స్‌ట్రీమిస్ట్ ఐడియాలజీతోనే నడుస్తున్నాయి. ఈ గ్రూపులు మొత్తం ఐదు రకాలుగా ఉన్నాయి. అంతర్జాతీయ లక్ష్యాలు కలిగినవి, ఆఫ్ఘనిస్థాన్‌పై దృష్టి సారించినవి, భారత్- కాశ్మీర్ అంశాలపై పనిచేసేవి, స్వదేశీ (పాకిస్థాన్ లోపల) వ్యవహారాలకే పరిమితమైనవి, మతతత్వ ముఠాలు పాకిస్థాన్‌నుంచి పని చేస్తున్నాయి. ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఖోరసన్ ప్రావిన్స్‌లో 4 వేల నుంచి 6 వేల మంది దాకా ఉగ్రవాదులు ఉన్నారు. ఈ గ్రూపు పాకిస్థాన్‌తో పాటు ఆఫ్ఘనిస్థాన్‌లోనూ కార్యకలాపాలు సాగిస్తోంది. ఇతర ఉగ్రవాద సంస్థల్లో పని చేసిన వారు కూడా ఈ గ్రూపులో సభ్యులుగా ఉన్నారు. పాకిస్థాన్‌నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న అత్యంత ప్రాణాంతకమైన ఉగ్రవాద గ్రూపుగా తెహ్రీక్ ఐ తాలిబన్ పాకిస్థాన్‌ను నివేదిక పేర్కొంది. ఈ గ్రూపులో 2500 నుంచి 5000 మంది దాకా ఉగ్రవాదులు ఉన్నారు. పాకిస్థాన్‌ను విస్తరించటం, షరీయా చట్టాలను అమలు చేయటం ఈ ఉగ్రవాద సంస్థ లక్ష్యమని నివేదిక తెలిపింది.

క్రైం కౌంటర్
గుంటూరు

# గంగారావు అన్న నువ్వు చల్లగా ఉండాలన్న





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు చల్లగా ఉండాలని పేద ప్రజలు అంటున్నారు. చంద్రబాబు ఆశయాలతో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం శనివారం గంగారావు ఆధ్వర్యంలో పెదకూరపాడు గ్రామంలో తల్లిని కోల్పోయిన అనాధ పిల్లలు బీసీ వడ్డెర కులానికి చెందిన దేవల్ల దుర్గ కుమార్తెలు వెంకటేశ్వరి, అక్షయ, ప్రవర్తన కూ గంగారావు తన సొంత ఖర్చులతో 5000 రూపాయల నిత్యవసర సరుకులు అందజేశారు ఈ సహాయాన్ని పీపోర్ పథకంలో భాగంగా ఆయన చేస్తున్నారు. ఈ సందర్భంగా సహాయం అందుకున్న ఆ కుటుంబం మాట్లాడుతూ ఎంతోమంది పేద ప్రజలకు సహాయం చేస్తున్న గంగారావు గారు చల్లగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామని చెప్పారు . ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు .

# గంగారావు సాయంతో వికలాంగునికి నిత్యవసర సరుకులు





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ప్రియతమ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు యువకెరటం గుంజ గంగారావు ఆధ్వర్యంలో పెదకూరపాడు గ్రామంలో పెన్షన్ రాని ఓ వికలాంగునికి గంగారావు మూడు వేల రూపాయల సొంత ఖర్చులతో శనివారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు . ప్రభుత్వం చేపట్టిన పీ పోర్ పథకంలో భాగంగా ఈ సహాయాన్ని ఆయన అందించారు. చంద్రబాబు ఆశయాలతో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో పేదలకు సహాయ సహకారాలు నియోజకవర్గంలో ఆయన అందిస్తున్నారు. నియోజకవర్గంలోనే పేద ప్రజల సమస్యలను గంగారావు దృష్టికి క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తీసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా సహాయం అందుకున్న గుర్రం పల్లయ్య అనే వికలాంగుడు గంగారావు కి కృతజ్ఞతలు తెలియజేశారు .

# తెలుగు జాతి గుండె చప్పుడు తెలుగుదేశం పార్టీ భానుప్రకాష్




క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : కోట్లాది మంది తెలుగు ప్రజల గుండెల్లో అభిమానంతో గూడు కట్టుకున్న అసమాన కళాకారుడు, నిద్రపోతూ కనేది కళ, నిద్రపోతున్న జాతిని మేల్కొలిపేది కళ అని విశ్వసించి, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం, అస్తిత్వం కోసం దిక్కులు పిక్కటిల్లేలా చేసిన విప్లవ గర్జనే తెలుగుదేశం పార్టీ.

ఆరుకోట్ల మంది తెలుగుప్రజల భవిష్యత్తును, తలరాతను మార్చటానికి ఒక అసమాన కళాకారుడు నందమూరి తారకరామారావు గారు అకుంఠిత దీక్షతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను, అణగారిన వర్గాలకు అధికారం అవకాశాలను అందించాలన్న దృఢ చిత్తంతో చేసిన ప్రయత్నానికి ప్రజలే జీవం అందించి, దీవించి చంద్రన్న నాయకత్వంలో 44 ఏళ్ళ అభివృద్ధి, సంక్షేమ సంజీవని తెలుగుదేశం పార్టీ.

తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగుదేశం పార్టీ అమరం, అప్రతిహతం. ఆస్తులు, ఆప్తులు, సమయం, ధనం వెచ్చించిన ఎందరో కార్యకర్తలు.. వారిని స్మరించుకుంటూ.. 44 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలతో.. జై తెలుగుదేశం..

# అయోధ్య మహాయజ్ఞంలో భారీ అగ్నిప్రమాదం.. కాలి బూడిదైన యజ్ఞ మండపం

మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్): లక్నో: అయోధ్య లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సరయూ నది తీరంలోని బస్తీ ఘాట్ వద్ద శనివారం నిర్వహించిన శ్రీ లక్ష్మీనారాయణ మహాయజ్ఞంలో ఈ ప్రమాదం సంభవించింది. ఉత్తరప్రదేశ్ మంత్రి దయా శంకర్ సింగ్ ఈ మహాయజ్ఞం నిర్వహించారు. తొమ్మిదోరోజు పూర్ణాహుతి పూర్తయిన కొద్ది గంటలకే ప్రమాదం చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా విస్తరించడంతో యజ్ఞ మండపం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఆరు అగ్నిమాపక శకటాలు హుటాహుటిన అక్కడకు చేరుకుని మంటలను అదుపులోనికి తెచ్చాయి. మంటలు విస్తరించక ముందే వందలాది మంది భక్తులు అక్కడ నుంచి బయటపడటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ముగ్గురు గాయాల బారిన పడటంతో వారిని ఆసుపత్రికి తరలించారు. బలమైన గాలుల కారణంగానే మంటలు వేగంగా విస్తరించినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. యజ్ఞకుండంలోని నిప్పురవ్వలు ఎగసి పడటంతో మండపానికి మంటలు అంటుకున్నట్టు చెబుతున్నారు. అయితే ప్రమాద కారణాలు వెంటనే తెలియలేదు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నట్టు అధికారులు చెప్పారు.



మహాయజ్ఞం నిర్వహించిన ప్రాంతం అయోధ్యలోని రామాలయానికి సుమారు కిలోమీటరు దూరంలో ఉంది. మహాయజ్ఞం కోసం 1200 హోమగుండాలు ఏర్పాటు చేయగా, వీటిలో చాలామటుకు కాలిబూడదయ్యాయి.

# సినీ హీరో బాలకృష్ణ నీ కలిసిన ఎమ్మెల్యే ప్రవీణ్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : శనివారం రాష్ట్ర అసెంబ్లీ ఆవరణంలో హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యులు, సిని హీరో పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ని కలిసి ఇటీవల లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి పర్యావరణాన్ని కాపాడాలి ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు




వేటపాలెం, మార్చి 28 (క్రైమ్ కౌంటర్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వేటపాలెంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చీరాల ఆర్ డి ఓ చంద్ర శేఖర్ నాయుడు, ఎంపీడీవో రాజేశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బలిగా సురేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు "ప్లాస్టిక్ నిషేధం" అనే నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా ప్రజలకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని కాపాడాలని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలను వివరించి, ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,చీరాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు దోగుపర్తి బాలకృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,స్థానిక ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సూర్యఘర్ లక్ష్యం.. 2 వేల కనెక్షన్లు!



అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్): రాష్ట్రంలో విద్యుత్తు శాఖ పరిధిలో అమలవుతున్న పనులను వేగవంతం చేయాలని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి డిస్కంల సీఎండీలు, ఉన్నతాధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్(రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం), పీఎం కుసుమ్ పథకాల పురోగతిని సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా అందిస్తున్న పీఎం సూర్యఘర్ సోలార్ కనెక్షన్లపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి నియోజకవర్గంలోనూ ఏప్రిల్ 14లోపు 2వేల కనెక్షన్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యసాధనకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లన్నింటినీ వచ్చే సీజన్‌కు ముందే మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. రైతులకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా అందించాలన్నారు. సీఎం చంద్రబాబు హామీ మేరకు ప్రజలపై విద్యుత్తు చార్జీలను మోపకూడదన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందుకే రూ.16వేల కోట్ల విద్యుత్తు చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించేందుకు అంగీకరించిందని తెలిపారు.

## వేలూరు గ్రామంలో కార్డెన్ సెర్చ్-21 ద్విచక్ర వాహనాలు,14 మారనాయుధాలు స్వాధీనం.



**క్రైమ్ కౌంటర్ – చిలకలూరిపేట (రూరల్)**–పల్నాడు జిల్లాఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు నరసరావుపేట డివిజన్ పరిధిలో చిలకలూరిపేట మండలంలోని వేలూరు గ్రామంలో శనివారం నరసరావుపేట ఇంచార్జ్ డిఎస్పీ యం. హనుమంతరావు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్పి హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ ఈ కార్డెన్ సెర్చ్ లో భాగంగా వేలూరు గ్రామంలో 21 ద్విచక్ర వాహనాలు,14 మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నామని,విద్యార్థులు ఎక్కువగా గంజాయి వినియోగిస్తున్నారని ఉజ్వల భవిష్యత్తు ఉన్నటువంటి విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటుపడి వారి బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని తెలియజేశారు.అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మమైన గ్రామాలపై నిఘా ఉంచామని ఎక్కడైనా అసాంఘిక వ్యక్తులు అల్లర్లకు పాల్పడినా,గంజాయి, మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లయితే పోలీసు వారికి సమాచారం అందించాలని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలు విక్రహిస్తున్న, వాడుతున్నా అలాంటి వారిపై నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని సిఐ లు,ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ఎప్పుడూ కలిసే సాగాలి: చంద్రబాబు

**అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్‌లో ప్రెస్ క్లబ్‌లకు, జర్నలిస్టులకు విలువైన ప్రాంతాల్లో భూములిచ్చామన్నారు. అమరావతిలోనూ పాత్రికేయుల నివాసాల కోసం భూమి కేటాయించేందుకు సానుకూలంగా పరిశీలిస్తామని భరోసానిచ్చారు. మండల రిపోర్టర్లకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడం సహా జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యాన్ని పది లక్షల రూపాయలకు పెంచామని.. డెస్క్ జర్నలిస్టులకు, సబ్ ఎడిటర్లకూ అక్రిడిటేషన్, బస్సు ప్రయాణ రాయితీలు కల్పించామని చెప్పుకొచ్చారు.అమరావతిలో భూమి మానిటైజేషన్ ప్రాజెక్ట్ అయినప్పటికీ.. ఓ పద్ధతి ప్రకారం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకుంటాం. గతంలో కేవలం కమ్యూనిస్ట్ పార్టీలే తమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడానికి సొంత పత్రికలను కలిగిఉండేవి. కానీ.. నేడు రాజకీయ నాయకులే స్వయంగా మీడియా సంస్థలను నడుపుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైన ధోరణి. వృత్తిపరమైన మీడియా, రాజకీయ పార్టీల యాజమాన్యంలోని మీడియాల మధ్య స్పష్టమైన తేడా ఉండాలని నేను కోరుకుంటున్నాను' అని చంద్రబాబు పేర్కొన్నారు.

నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందని సీఎం అన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి, ఇతరుల వ్యక్తిత్వ హననం చేయడానికే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. దీనిని ఎలా నియంత్రించాలో, ప్రజలను ఎలా చైతన్యపరచాలో మనమందరం ఆలోచించాలి. రాబోయే ఒకటి రెండేళ్లలో 3వ స్థానానికి, 2038 నాటికి 2వ స్థానానికి, 2047 లేదా 2050 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఎదిగే అవకాశముంది' అని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐదు దశాబ్దాలుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఈ సందర్భంగా స్మరించుకున్నారు చంద్రబాబు. కరెంటులేక పొలాలు ఎండిపోతున్నాయని తాను




అసెంబ్లీని వాయిదావేసి మరీ క్షేత్రస్థాయికి వెళ్లిన రోజులు గుర్తున్నాయన్నారు. '??90వ దశకం చివరలో నేను విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టాను. దేశం కోసం, రాష్ట్రం కోసం నేను విద్యుత్ తీసుకొచ్చినా.. దురదృష్టవశాత్తూ 2004లో అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ఎప్పుడూ కలిసే సాగాలి. నేడు సమాజంలో విలువలు పడిపోవడం, సిద్ధాంతాలు మారిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టీ.రామారావును ఒకసారి 'మీరు కమ్యూనిజమా, సోషలిజమా లేక క్యాపిటలిజమా?' అని అడిగితే.. తానొక 'ఉత్తమ మానవతావాదిని' అని ఆయన సమాధానమిచ్చారు' అని ముఖ్యమంత్రి నాటి జ్ఞాపకాలను గురించి వివరించారు. హైదరాబాద్ అభివృద్ధి గురించి ఏపీ సీఎం మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామంటే నాడు అందరూ నవ్వుకున్నారు. కానీ పాతికేళ్ల తర్వాత నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గ్లోబల్ కాంపిటెన్సీ సెంటర్లలో 25 శాతం హైదరాబాద్‌కే వస్తున్నాయి. రాష్ట్ర విభజన కంటే కూడా 2019 నుంచి 2024 మధ్య జరిగిన విధ్వంసం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎక్కువగా నష్టపోయింది. మళ్లీ మనం అశ్రద్ధ చేస్తే, సమస్యలు వస్తాయనే విషయం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా మూడు రాజధానులని మాట్లాడారు. కొంతవరకు మీడియా అంతా కూడా దీనిని ఖండించారు, అయినా పట్టించుకోలేదు' అని చెప్పారు చంద్రబాబు.

# మొక్కజొన్నరైతును ఆదుకోండి

### ఏపీని ప్రత్యేక కేసుగా పరిగణించండి
### ధర లోటు చెల్లింపును అమలు చేయండి
### 100శాతం నష్టాన్ని కేంద్రం భరించాలి
### జూన్ వరకు పీడీపీ వర్తింపజేయాలి
### కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి సీఎం లేఖ



**మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మొక్కజొన్న పంటకు రాష్ట్రంలో ధర పడిపోయినందున మార్కెట్ జోక్యం పథకం(ఎంఐఎ?స)కింద ఏపీని ప్రత్యేక కేసుగా పరిగణించి, ధర లోటు చెల్లింపు(పీడీపీ)ను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు శుక్రవారం సీఎం లేఖ రాశారు. 2025–26 రబీ సీజన్‌లో రాష్ట్రంలో 4.83లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగవ్వగా, 37.61 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా. అయితే మార్కెట్‌లో ధర పడిపోయినందున రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఏపీని ప్రత్యేక కేసుగా తీసుకుని, 50:50 నిష్పత్తికి బదులు 100శాతం నష్టాన్ని కేంద్రం భరించేలా చూడాలని సీఎం కోరారు. ఏపీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో మొక్కజొన్నకు ఎంఐఎస్ కింద ధర లోటు చెల్లింపు అమలు చేయడానికి నాఫెడ్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిని ఈ ఏడాది జూన్ వరకు కొనసాగించాలన్నారు. 'గతంతో పోల్చితే ఈ ఏడాది మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగింది. అదనపు ఉత్పత్తి కారణంగా స్పాట్ మార్కెట్ ట్రేడింగ్ మందకొడిగా ఉంది. ప్రస్తుత ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉంది. దిగుబడి గరిష్ఠంగా ఉండే కాలంలో ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతులు నష్టానికి అమ్ముకోవాల్సి వస్తుంది. ఈ పరిస్థితి రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందువల్ల ధరలను స్థిరీకరించడానికి, రైతుల ప్రయోజనాలను కాపాడటానికి సకాలంలో జోక్యం చేసుకోవాల్సిన తక్షణ అవసరం ఉంది' అని సీఎం లేఖలో పేర్కొన్నారు. కాగా మొక్కజొన్న ధర పడిపోయి, రైతులు నష్టపోతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి, కేంద్రానికి లేఖ రాసినట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు చెప్పారు.

# వ్యవసాయ ఇంజనీరింగ్‌కు ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పడేనా?



**మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో వ్యవసాయ ఇంజనీరింగ్‌కు ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటుకోసం వేలాది మంది పట్టభద్రులు ఎదురుచూస్తున్నారు. వ్యవసాయ ఇంజనీరింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని 2018 నుంచి కేంద్ర ప్రభుత్వం పలుమార్లు రాష్ట్రానికి లేఖలు రాసింది. అయినా గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. ఇప్పటికే ఐసీఏఆర్ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుంచి వ్యవసాయ ఇంజనీరింగ్‌లో బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ వంటి కోర్సులు పూర్తిచేసి, దాదాపు 5వేల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. ఏటా గుర్తింపు పొందిన కాలేజీల నుంచి 100మందికి పైగా ఈ కోర్సులు పూర్తి చేస్తున్నారు. దాదాపు 4 దశాబ్దాలుగా వ్యవసాయ ఇంజనీరింగ్ కోర్సు కొనసాగుతున్నా.. రాష్ట్రంలో ప్రత్యేక డైరెక్టరేట్ లేకపోవడంతో ఈ కోర్సు చేసిన విద్యార్థులకు ఏ ప్రయోజనం లేకుండా పోతోంది. వ్యవసాయ ఇంజనీరింగ్ అర్హతతో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, జలవనరుల శాఖల్లో దాదాపు 120కిపైగా ఏఈఈ పోస్టులు ఉండగా, అవన్నీ దాదాపు అన్నీ ఖాళీగానే ఉన్నాయి. దీనిపై వ్యవసాయ ఇంజనీరింగ్ పట్టభద్రులు అనేకసార్లు ప్రభుత్వ పెద్దలను కలిసి, పోస్టుల భర్తీ, కొత్త నియామకాల గురించి విన్నవించారు. కానీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో మండల, జిల్లాస్థాయిల్లో కొత్త పోస్టులు మంజూరు చేసి, వీరిని నియమిస్తే.. రైతాంగానికి మేలు జరుగుతుందని వ్యవసాయ ఇంజనీరింగ్ పట్టభద్రులు అంటున్నారు. తెలంగాణలో ఇప్పటికే వ్యవసాయ ఇంజనీర్లకు ప్రత్యేకంగా ఏఈఈ పోస్టులు మంజూరుచేశారని గుర్తు చేస్తున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతోపాటు కొత్త నియామకాలు చేపట్టాలని వ్యవసాయ ఇంజనీరింగ్ పట్టభద్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# లోన్ యాప్‌కు ఎంబీఏ విద్యార్థి బలి

**మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గండేపల్లి, లోన్ యాప్ రుణం మరో విద్యార్థిని బలి తీసుకుంది. తీసుకున్న రుణం తీర్చలేక.. లోన్ యాప్ వాళ్ల వేధింపులు తట్టుకోలేక ఎంబీఏ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. అనకాపల్లి జిల్లా వడ్డాదిమాడుగుల గ్రామానికి చెందిన విద్యార్థి మహమ్మద్ బషీర్ (22) కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెంలోని ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కొన్నాళ్ల క్రితం అతడు లోన్ యాప్‌లో రుణం తీసుకున్నాడు. ఆ అప్పు తిరిగి చెల్లించకపోవడంతో లోన్ యాప్ వాళ్ల వేధింపులు ఎక్కువయ్యాయి. ఈ విషయం తల్లిదండ్రులకూ చెప్పుకోలేక మానసిక సంఘర్షణకు గురయ్యాడు. ఈ క్రమంలో తాను ఉంటున్న రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించండి - మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి

**చీరాల, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ ):** శనివారం ఓడరేవు గ్రామ పరిధిలోని ఎన్‌హెచ్--167 (ఎ) కొత్త హైవే రోడ్ ఎండింగ్ పాయింట్ వద్ద చీరాల రూరల్ పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించని వాహనదారులకు చలానాలు విధించడంతో పాటు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.

పోలీసులు ప్రజలకు ఇచ్చిన సూచనలు:

ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు
హెల్మెట్ ధరించకుండా వాహనం నడపరాదు
మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదు
కారులో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి
అధిక వేగంతో వాహనం నడపరాదు
అవసరం లేకుండా ఓవర్‌టేక్ చేయరాదు
సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు




వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలి
"రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించండి -- మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి" అని పోలీసులు ప్రజలను కోరారు.

# ఐఫోన్ యూజర్లకు గుడ్ న్యూస్.. ఆ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్..



**మార్చి 28 క్రైమ్ కౌంటర్ న్యూస్ ):** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్, ఐఫోన్ వినియోగదారుల కోసం ఓ ప్రముఖ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటివరకు ఆండ్రాయిడ్ ఫోన్లలో మాత్రమే అందుబాటులో ఉన్న 'డ్యూయల్ అకౌంట్' ఫీచర్ ఇకపై ఐఫోన్లలో కూడా పని చేయబోతోంది. ఐఫోన్ యూజర్లు తమ మొబైల్‌లో రెండు వేర్వేరు వాట్సాప్ ఖాతాలను నిర్వహించుకోవచ్చు. దీనివల్ల వ్యక్తిగత, వృత్తిపరమైన చాట్లను వేరుగా ఉంచుకోవడం సులభతరం కానుందిఅలాగే, ఫొటో ఎడిటింగ్, మెసేజ్ డ్రాఫ్టింగ్ కోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లనూ వాట్సాప్ తీసుకొచ్చింది. వినియోగదారులు ఇకపై మెటా ఏఐ ఉపయోగించి ఫొటోలను టచప్ చేయడం, అనవసరమైన అంశాలను తొలగించడం, బ్యాక్‌గ్రౌండ్ మార్చడం, ఫొటో పంపే ముందు వివిధ స్టైల్స్ వాడడం వంటివి చేయవచ్చు. అలాగే సంభాషణ సందర్భాన్ని బట్టి సమాధానాలు ఇవ్వడానికి కూడా 'ఏఐ రైటింగ్ హెల్ప్' ఫీచర్ సహాయపడుతుందిమెటా ఏఐ టూల్స్ ఉపయోగించినప్పటికీ భద్రతా పరమైన సమస్యలు తలెత్తవని, వినియోగదారుల చాట్‌లు పూర్తి ప్రైవేట్‌గా ఉంటాయని వాట్సాప్ తెలిపింది అయితే ఈ మెటా ఏఐ ఫీచర్లు వినియోగదారులకు వెంటనే అందుబాటులోకి రాకపోవచ్చని పేర్కొంది. అలాగే ఆండ్రాయిడ్, ఐఫోన్ వినియోగదారులు ఒకరికొకరు తమ డేటాను మార్చుకోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడానికి మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

క్రైం కౌంటర్
ప్రకాశం

ఆదివారం 29 మార్చి 2026

## చల్లని మంచినీటి వసతి కార్యక్రమము ! ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాస రావు



**కందుకూరు క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్,**బస్ స్టేషన్ లో వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు 1973-74 పదవ తరగతి బ్యాచ్ యొక్క సహకారంతో మంచి నీటి వసతి కార్యక్రమమును శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా మజ్జిగను ప్రయాణికులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం రాపూరి శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ ప్రసాదు, విశ్రాంత పియు డి ఈ ఈ ఎం వి మురళీ మోహన్ , విశ్రాంత టెలికాం అధికారి సందానిభాష,మాజీ కౌన్సిలర్ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత...

### స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు...



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తడి చేద్దాం పొడి చెత్త వేరుగా గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో ఎంపీడీవో బాల చెన్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ప్రభాకర్, డి ఎల్ డి ఓ బాలాజీ నాయక్,పంచాయతీ కార్యదర్శి గురవయ్య,వెలుగు, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.....

## నేడు నూతన జిల్లా మొదటి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరణ



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లాకు నూతనంగా నియమితులైన మొదటి కలెక్టర్ ఎం.విజయ సునీత శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత కలెక్టరేట్‌లోని ఆమె చాంబర్‌లో అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.జిల్లాకు మొదటి కలెక్టర్‌గా ఆమె బాధ్యతలు చేపట్టడం స్థానిక ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ప్రజాప్రతి నిధులు,సిబ్బంది హాజరుకానున్నారు.కొత్త జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం,ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం తన ప్రధాన లక్ష్యమని కలెక్టర్ విజయ సునీత భావిస్తున్నారు..

## ఎం ఎల్ ఏ ఇంటూరి కృషి కందుకూరు నియోజకవర్గానికి జల్ జీవన్ మిషన్ నిధులు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ఎమ్మెల్యే నిరంతర ప్రయత్నాలతో రెండు విడతల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులను మంజూరు చేసిన రాష్ట్రప్రభుత్వం.మొదటగా నియోజకవర్గంలో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటుకు రూ29.59 కోట్లు విడుదల చేశారు.ప్రధానంగా కందుకూరు మండలానికి 24.31 కోట్లు కేటాయింపు జరిగింది.తాజాగా నియోజకవర్గంలోని 53 గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారానికిరూ 15.25 కోట్లు మంజూరు చేశారు.కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లో కొత్తగా పైపులైన్లు - ప్రతిఇంటికి కొళాయి ఏర్పాటు చేస్తారు.ప్రస్తుతం మంజూరైన నిధులు ఇలా వలేటివారిపాలెం మండలం రూ 4.15 కోట్లు కేటాయించారు.

అయ్యవారిపల్లి - 10 లక్షలు
చిన్నఅమ్మపాలెం - 10 లక్షలు
చుండి - 10 లక్షలు
పోలినేనిపాలెం - 10 లక్షలు
చెర్లోపాలెం - 20 లక్షలు
కాకుటూరు - 20 లక్షలు
కంచరగుంట - 10 లక్షలు
కలవళ్ళ - 10 లక్షలు
కాకుపాలెం - 10 లక్షలు
కొండారెడ్డిపాలెం - 20 లక్షలు
నలదలపూరు - 10 లక్షలు
లింగపాలెం - 35 లక్షలు
రోళ్ళపాడు - 20 లక్షలు
అత్తంటివారిపాలెం - 10 లక్షలు
బడేవారిపాలెం ూజ కాలనీ - 10 లక్షలు
బడేవారిపాలెం - 10 లక్షలు
పోకూరు - 10 లక్షలు
పెద్దఅమ్మపాలెం - 10 లక్షలు
పోలినేనిచెరువు - 10 లక్షలు
అంకభూపాలపురం - 35 లక్షలు
రామలింగాపురం - 10 లక్షలు
శాఖవరం - 20 లక్షలు
కూనిపాలెం - 20 లక్షలు
సింగమనేనిపల్లి - 10 లక్షలు
గాంధీనగర్ - 10 లక్షలు
వలేటివారిపాలెం - 20 లక్షలు
వీరన్నపాలెం - 10 లక్షలు
ఉప్పలపాడు - 25 లక్షలు,
లింగసముద్రం మండలం - 1.76 కోట్లు
ఉట్లవారిపాలెం - 20 లక్షలు
లింగసముద్రం - 20 లక్షలు
మేదరమెట్లపాలెం - 20
పెద్దపవని - 38 లక్షలు
కిలారివారిపాలెం - 20 లక్షలు
తిమ్మారెడ్డిపాలెం - 38 లక్షలు
వి ఆర్ కోట - 20 లక్షలు కేటాయింపు జరిగింది.
కందుకూరు మండలం - 5.62 కోట్లు
కొండికందుకూరు - 40 లక్షలు
పలుకూరు - 40 లక్షలు
విక్కిరాలపేట - 20 లక్షలు
కమ్మవారిపాలెం - 40 లక్షలు

కొండముడుసుపాలెం, మోపాడు, మాచవరం, శ్రీ రంగరాజపురం, పాలూరు, దొండపాడు గ్రామాలకు కలిపి - 4.22 కోట్లు లను విడుదల చేశారు.గుడ్లూరు మండలం - 89 లక్షలుఅడవిరాజుపాలెం - 35 లక్షలు చేవూరు - 54 లక్షలు కేటాయింపు జరిగింది.

ఉలవపాడు మండలం- 2.73 కోట్లుబద్దిపూడి - 20 లక్షలు
భీమవరం - 42.2 లక్షలు
చాగొల్లు - 63 లక్షలు
ఉలవపాడు - 63 లక్షలు
ఉలవపాడు (ఇందిరానగర్ ూ కాలనీ) - 35 లక్షలు
చాకిచెర్ల (ఆదిఆంధ్రకాలనీ) - 25 లక్షలు
చాకిచెర్ల (ూ కాలనీ) - 20 లక్షలు
కొల్లూరుపాడు - 5 లక్షలు
మన్నేటికోట - 10 లక్షలు

ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ నాగేశ్వరరావు మాట్లాడుతూ.

కందుకూరు నియోజకవర్గంలో ప్రతిగ్రామానికి సురక్షిత తాగునీరు అందించడమే మా లక్ష్యం. గ్రామీణప్రజల నీటిసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తున్నమని తెలిపారు.

**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....**రాయవరం గ్రామం వద్ద జరిగినటువంటి ఘోర బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిపట్ల ఎంతో దయాగుణంతో, ధైర్య సాహసాలతో సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి యాదవ ముద్దుబిడ్డ మార్కాపురం జిల్లా కేంద్ర మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పన్దరబోయిన సుబ్బారావు యాదవ్ను ఆయన కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించిన మార్కాపురం జిల్లా అఖిల భారత యాదవ మహా సంఘం శాఖ నాయకులు. ఈ దుస్సంఘటనలో అసువులు బాసిన వారందరికీ తమ సంఘం తరఫున నివాళులర్పిస్తున్నామని, గాయపడి వైద్యశాలలో ఉన్నటువంటి వారందరూ త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామని అఖిలభారత యాదవ మహా సంఘం జిల్లా నాయకులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన వారి కుటుంబాలకు తీవ్ర గాయాల పాలైన కుటుంబాలకు తగు రీతిలో అండగా నిలిచినందుకు మరియు వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు కూడా తగువిధంగా స్పందించి సహకారాన్ని ప్రకటించినందుకు తమ సంఘం తరఫున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. పందర బోయిన సుబ్బారావు యాదవ్ అనేకమంది తన సిబ్బందితో తోటి ఉద్యోగులతో కలిసి గాయపడిన వారిని త్వరితగతిన వైద్యశాలకు పంపించడంలో చూపిన చొరవ అభినందనీయమన్నారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు యాదవ్ను సన్మానించిన వారిలో




యువ న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ పి ఎన్ పి యాదవ్, దోర్నాల ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ గిద్దలూరు బండి రాజగోపాల్ యాదవ్, రాజు యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్,పిన్నిక చక్రపాణి యాదవ్ అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ ,బత్తుల పెద్ద అల్లూరయ్యా యాదవ్ , బోరి గొర్ల గాలయ్య యాదవ్, బాల గోవిందు యాదవ్, అజయ్ యాదవ్ లు ఉన్నారు.....

## క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు... జీవితాలు నాశనం చేసుకోకండి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,

*క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ*

*క్రికెట్ బెట్టింగ్ లపై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా*



**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా.....** అమాయక ప్రజలను, యువతను లక్ష్యంగా చేసుకుని ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ప్రలోభపెడుతూ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ , ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈరోజు నుంచి ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘాఉంచినట్లు తెలిపారు.యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని, ఇది ఆర్థికంగా మరియు సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందని, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అవి మోసపూరితంగా ఉండే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ , హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు.వినోదం కోసం మాత్రమే క్రికెట్ మ్యాచ్‌లు చూడాలని, బెట్టింగ్ వైపు మొగ్గు చూపకూడదని సూచించారు. బెట్టింగ్ యాప్‌లలో బాల్-టు-బాల్ పందేలు వేసే అవకాశం ఉండటంతో, ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి అత్యాశకు పోకుండా యువత జాగ్రత్తగా ఉండాలని, శ్రమించకుండా వచ్చే డబ్బు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని గుర్తుంచుకోవాలని సూచించారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని, యువత చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా ఉన్నతంగా జీవించాలని సూచించారు. బెట్టింగ్ కేసుల్లో ఇరుక్కొని జీవితాలను నాశనం చేసుకోకూడదని హెచ్చరించారు. అమాయకులను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లపై నిఘా ఏర్పాటు చేసి, ఏపీ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112 కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.....

# నిత్య అన్నదానం నిర్వహించడమే నా లక్ష్యం.. డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి

## సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకం. -పి జయ రామిరెడ్డి





పామూరు, మార్చి 28, క్రైం కౌంటర్ పామూరు మండలానికి వివిధ అవసరాల నిమిత్తం కొరకు వచ్చే ప్రజలకు ప్రతిరోజు అన్నదానం నిర్వహించాలని నా లక్ష్యం అని మల్లికార్జున్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పి మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ప్రతి శనివారం అన్న వితరణ కార్యక్రమంలో భాగంగా పామూరు పట్టణంలో పోలీస్ స్టేషన్ సమీపంలో రవణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ పి. మల్లికార్జున రెడ్డి తండ్రి జయరామిరెడ్డి , తన స్వర్గీయ భార్య రవణమ్మ జ్ఞాపకార్థం 14వ శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూ తన భార్య రవణమ్మ సేవాభావాన్ని స్మరించుకుంటూ ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. తన కుమారుడు డాక్టర్‌గా సమాజానికి వైద్య సేవలు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు. డాక్టర్ పి. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మాకు జీవితం ఇచ్చిన తల్లి రవణమ్మ గారి పేరు సమాజంలో చిరస్థాయిగా నిలవాలంటే సేవా కార్యక్రమాలే మార్గం. వైద్య సేవలతో పాటు ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప పుణ్యం. ప్రతి శనివారం ఈ అన్నదానాన్ని నిరంతరం కొనసాగిస్తాం అని తెలిపారు.

## సీఐ రామకోటయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా..... ఇన్ లీగల్ గా ఎల్ఈడి లైట్లు వాహనాలకు ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య వాహనదారులను హెచ్చరించారు. శనివారం కొమరోలు బీసీ కాలనీలో ఎస్సైలు, నాగరాజు, కోటేశ్వరరావు లతో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిలో కొన్నిటికి జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణ పై సీఐ అవగాహన కల్పించారు. అవసరమైన ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ ప్రజలకు సూచించారు. ఇక సైబర్ నేరాలు, ఓటిపి ఫ్రాడ్స్ , హెల్మెట్ పై ప్రజలకు అవగాహన కల్పించి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు గంజాయికి దూరంగా ఉండాలన్నారు....

## బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన కలెక్టర్...



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.... మార్కాపురం లోని జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాయవరం బస్సు ప్రమాద బాధితులను జిల్లా నూతన కలెక్టర్ ఎం. విజయ సునీత శనివారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యం అందుతున్న తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండి పూర్తిగా కోలుకున్న తర్వాతనే ఇక్కడ నుంచి వెళ్లాలని వారికి భరోసానిచ్చారు. చిన్న చిన్న గాయాలతో కోలుకొని ఇంటికి వెళ్లిన వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఏదైనా అవసరమైతే వారికి సైతం వైద్య పరంగా సహాయం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఎంహెచ్వో వాణిశ్రీ, జిల్లా మలేరియా అధికారి రాహుల్, ఇతర ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు......

క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా... బేస్తవారిపేట మండలం గాలిజెరుగుళ్ల గ్రామానికి చెందిన పశీదనబోయిన వెంకట కొండయ్య అనే వ్యక్తి 25-03-2026 తేదీన గాలిజెరుగుళ్ల గ్రామం నుండి బెస్తవారిపేట కు ఆటోలో వెళుతుండగా అతని యొక్క బ్యాగు ఎక్కడో కిందపడిపోయింది ఆ బ్యాగులో టెన్త్ క్లాస్ మార్క్ లిస్ట్ ఆధార్ కార్డ్ మరియు పాన్ కార్డు మరియు తన పాస్ ఫోర్ట్ గల నెంబర్ ఎ4290976 అను నెంబర్ గల జూఖంం ఫోర్ట్ బ్యాగ్ ఎక్కడ అవినా ఎవరు కవినా దొరుకితే ఈ నెంబర్ కి 7075431499 తెలియ గాలరు.







క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.... మెగా పవర్స్టార్ రాంచరణ్ పుట్టినరోజు సందర్భంగా నంద్యాల రాంచరణ్ అభిమానులు రక్తదానం శిబిరం,మజ్జిగ పంపిణి, కేక్ కటింగ్, కాళికాంబ దేవాలయం లో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమం లో నూకాల శ్రావణ్ కుమార్, రెడీరోజ్ కృష్ణ, మిద్దె సుబ్బయ్య, ప్రణీత్, మధుకిరణ్, మరియు అభిమానులు పాల్గొన్నారు....

## చిత్తూరు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన.. ఆకుపాటి వెంకటేష్








పామూరు, మార్చి 28, క్రైం కౌంటర్ గత ఎన్నికల సమయంలో చిత్తూరు జిల్లాలోని పలు నియోజకవర్గాలలో కూటమికి మద్దతుగా నిర్వహించిన కాపు జె ఏ సి ప్రచారాలలో నాడుఆకుపాటి వెంకటేష్ పాల్గొనడం జరిగింది. నేడు ఆ పరిచయంతో ఆకుపాటి వెంకటేష్ సింగరాయకొండ వద్ద చిత్తూర్ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి, నాటి ప్రచార విషయాలను చర్చించడం జరిగింది.

## ఏపీ, తెలంగాణ ప్రజలకు అలర్ట్.. ఇదిగో వెదర్ రిపోర్ట్..



మార్చి 28 క్రైమ్ కౌంటర్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతున్నాయి.. 40 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. దీంతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా.. ఏపీలో ఎండల తీవ్రత పెరుగుతోంది. వేసవి ఆరంభంలోనే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. శనివారం ఏపీలోని 90 మండలాల్లో వడగాల్పులు వీస్తాయని వాతావరణ అంచనా వేస్తోంది. మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాతో పాటు కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఇటు తెలంగాణలోనూ క్రమంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్? నగర్ జిల్లాలో ఎండలు దంచికొట్టే వీలుందని హెచ్చరించారు. దీంతో వికారాబాద్?, నారాయణపేట, మహబూబ్?నగర్?, జోగుళాంబ గద్వాల, నాగర్? కర్నూల్?, వనపర్తి, సంగారెడ్డి జిల్లాల్లో కూడా 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని, ఈ ప్రాంతాలకు వాతావరణ శాఖ ఆరెంజ్? అలర్ట్ జారీ చేసింది. మిగిలిన ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్? ప్రకటించింది. మార్చిలోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఇక ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఇంకెంతలా ముదురుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

జాగ్రత్తలు తీసుకోండి.. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని సూచిస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ఎండ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా మంచి నీరు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఉస్మానియా బిస్కెట్లు తయారు చేస్తున్న మరో ఫ్యాక్టరీ సీజ్..

మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్): హైదరాబాద్‌లో చాలా మంది ఉస్మానియా బిస్కెట్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. టీతో పాటు ఉస్మానియా బిస్కెట్లు తినడం హైదరాబాదీలకు ఎప్పట్నుంచో ఉన్న అలవాటు. అయితే కొందరు వ్యక్తులు నాసిరకం ఉస్మానియా బిస్కెట్లు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. ఇప్పటికే అలాంటి ఓ పరిశ్రమను పోలీసులు సీజ్ చేశారు. తాజాగా మరో ఫ్యాక్టరీని కూడా సీజ్ చేశారు హైదరాబాద్‌లోని కేడీ కాలనీ పరిధిలో ఎటువంటి అనుమతులూ లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో నడుస్తున్న ఉస్మానియా బిస్కెట్ల తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. భారీ మొత్తంలో నిల్వ ఉంచిన బేకరీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అహ్మద్ రజా అనే వ్యక్తి పూర్తి అపరిశుభ్ర వాతావరణంలో, నాసిరకం ముడి సరుకులతో ఉస్మానియా బిస్కెట్లను తయారు చేస్తున్నాడు ఆ ఉత్పత్తులను నగరంలోని వివిధ కిరాణా షాప్‌లు, హోటళ్లు, బేకరీలు, కేఫ్లలకు సరఫరా చేస్తున్నాడు ఈ విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ టీమ్ అతడి తయారీ కేంద్రంపై దాడి చేసింది. అక్కడ ఉన్న యంత్రాలను, ముడి పదార్థాలను, ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంది. అహ్మద్ రజాను అరెస్ట్ చేసింది.

## పెట్టుబడులతో ఏపీకి రండి

మార్చి 28 క్రైమ్ కౌంటర్ న్యూస్): పెట్టుబడులతో ఏపీకి రావాలని అమెరికాలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులను ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రంలో ఐటీ విప్లవం వెల్లువెత్తుతోందని అమెరికా న్యూజెర్సీ పర్యటనలోఉన్న మన్నవ వెల్లడించారు. రాష్ట్రంలో గూగుల్ భాగస్వామ్యం, క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులతో పెట్టుబడులకు అద్భుత అవకాశాలున్నాయని వివరించారు. పెట్టుబడులకు ప్రభుత్వం సంపూర్ణసహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. పలువురు ఐటీ సంస్థల ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు జరిపిన మన్నవ ..రాష్ట్రానికి పెట్టుబడులతో వస్తే సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

ఆదివారం 29 మార్చి 2026

క్రైమ్ కౌంటర్ విజయవాడ

## తడి చెత్త,పొడి చెత్త సేకరణకు స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన శోభనాద్రి చౌదరి



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథాన్ని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ముఖ్య అతిధిగా పాల్గొని స్వచ్ఛ రథాన్ని చెత్త సేకరణకి జెండా వూపి ప్రారంభించి,ప్రతి ఇంటి వద్ద తడి,పొడి చెత్త లను విడి,విడిగా సేకరించి,కుత్రిమ ఎరువుల సంపదని సృష్టించటానికి,పర్యావరణను కాపాడుకోటానికి, ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతోనూ,పర్యావరణ రక్షణలోనూ,ప్రజా ఆరోగ్యం కోసం రసాయనాలు లేని,కుత్రిమ ఎరువులద్వారా పంటలకు పోషక విలువలతో కూడిన లాభసాటి పంటలు ద్వారా ప్రజలు ఆరోగ్యంగా వుండటానికి దోహధపడుతుందని,మీ దగ్గర వున్న తడి చెత్త,పొడి చెత్త లతో పాటు ఇనుము,ప్లాస్టిక్,ఆల్యుమీనియం,కాపర్,లాంటి పాత సామాగ్రిని కూడా కొనుగోలు చేస్తారని అన్నారు. పాత సామాగ్రి,పనికి రాని సామాగ్రికి కూడా ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి,అందుకు గాను నిత్యావసర సరుకులని గాని, డబ్బులు గాని స్వచ్ఛ రథం సిబ్బంది వద్ద పొందవచ్చన్నారు. ఎం.పి.పి.రామిశెట్టి మాట్లాడుతూ 'తుక్కు ఇవ్వండి సరకులు తీసుకోండి' అనే నినాదంతో ఈ స్వచ్ఛ రథం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తుందన్నారు. ప్రజలు తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే, వాటి బదులుగా నిత్యావసర సరుకులను రథం సిబ్బంది అందజేస్తారని తెలిపారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలను తగ్గించాలంటే ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.ఎం.పి.డి.ఓ. రామకృష్ణ,డిప్యూటీ ఎంపీడీ అశోక్,డిప్యూటీ ఎంపీడీఓ. జి.ఎస్. డబ్ల్యు. భాస్కర్,ఏ.ఓ. రమణరావు, పంచాయతీ కార్యదర్శులు, మరియు తెలుగుదేశం నాయకులు బొర్రా చలమయ్య, కోడూరు శేష బాబు,బొంగు రవి,దావు నాగరాజు,ఎర్రా రాంబాబు,బురుబోయిన బాలాజీ,బత్తుల రవి,పంతగాని సురేష్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చిత్తూరు- బెంగళూరు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం




**మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చిత్తూరు: జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. చిత్తూరు–బెంగళూరు జాతీయ రహదారిపై బస్సు, కారు ఢీకొని ముగ్గురి మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. బంగారుపాళ్యం మండలం శేషాపురం వద్ద ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పలమనేరు నుంచి చిత్తూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. శేషాపురం సర్వీస్ రోడ్డు వద్ద ఆగింది. అయితే, అదే మార్గంలో వేగంగా దూసుకొచ్చిన కారు ఆగి ఉన్న బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్‌కి తీవ్రగాయాలు అయ్యాయి. మృతుల్లో మహిళ, చిన్నారి ఉన్నట్లు తెలుస్తోంది. బస్సు ప్రయాణికుల సమాచారం మేరకు పోలీసులు, అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. మృతులు తెలంగాణ రాష్ట్రం వరంగల్ ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. దంపతులు శ్రీధర్ రావు, లక్ష్మి, కుమార్తె అద్విక‌గా మృతిచెందారని తెలిపారు. బెంగళూరు నుంచి ట్యాక్సీ కార్ బుక్ చేసుకుని తిరుమల దైవ దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని వెల్లడించారు. కాగా, ఏపీలో వరుస రోడ్డు ప్రమాదాలు బెంబేలెత్తిస్తున్నాయి. రెండ్రోజుల కిందట ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 14 మంది సజీవ దహనం కాగా.. 28 మంది తీవ్రంగా గాయపడ్డారు.

## విజయవాడ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్‌కు ఆటంకాలు

**టెండర్లు పిలిచి ఐదు నెలలు దాటినా అతీగతీ లేదు**

**కాంట్రాక్టర్ల నుంచి అనాసక్తి.. టెండర్లు వరుస వాయిదా**

**' డిసెంబరులో తెరవాల్సిన టెండర్లు ఏప్రిల్ 24కు..**

**' రైల్వేస్టేషన్‌ను ఐసోలేట్ చేస్తున్నారనే కారణమేనా?**




**మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమృత్ భారత్ కింద అనేక రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తున్న రైల్వే అధికారులు విజయవాడ రైల్వేస్టేషన్‌ను ప్రైవేట్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. డిజైన్–బిల్డ్– ఫైనాన్స్– ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (డీబీఎఫ్వోటీ) విధానంలో అభివృద్ధి చేయాలని తలచిన రైల్ ల్యాండ్ డెవలప్మెంట్ అథారిటీ (ఆర్ఎల్డీఏ) గత ఏడాది అక్టోబరు 1న రూ.661.11 కోట్లతో టెండర్లు పిలిచింది. నోటిఫికేషన్ ప్రకారం డిసెంబరు 2నే టెండర్లు తెరవాలి. ఇప్పటివరకు అలాంటిదేమీ జరగలేదు. దీనిని బట్టి టెండర్లకు కాంట్రాక్టర్ల నుంచి స్పందన రాలేదని అర్థమవుతోంది. కాంట్రాక్టర్ల ఆనాసక్తి కారణంగానే టెండర్లు వాయిదా పడుతూ వస్తున్నాయని తెలుస్తోంది. టెండర్లు పిలిచాక విజయవాడలోని ఒక ప్రముఖ స్టార్ హోటల్లో ఆసక్తి చూపుతున్న సంస్థలతో సమావేశాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశం జరిగిందా? కాంట్రాక్టర్లు వచ్చారా? వారి అభిప్రాయాలు ఏమిటన్నది రైల్వే అధికారులు గుట్టుగా ఉంచారు.

వరుస వాయిదాలు

డిసెంబరు 2 నుంచి వరుసగా ఆర్ఎల్డీఏ అధికారులు టెండర్లను వాయిదా వేస్తూ వస్తున్నారు. డిసెంబరు 2న టెండర్లు తెరవాల్సి ఉండగా, 9 వరకు వాయిదా వేశారు. డిసెంబరు 15, జనవరి 1, 7, ఫిబ్రవరి 20, మార్చి 30 తేదీలకు వాయిదా వేస్తూ వచ్చారు. చివరగా ఏప్రిల్ 24 తేదీకి వాయిదా వేశారు. ఎన్నిసార్లు గడువులు పెంచుతున్నా కాంట్రాక్టర్ల నుంచి ఆసక్తి లేదని తెలుస్తోంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై కాంట్రాక్టర్లు ఎందుకు అనాసక్తి కనబరుస్తున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకు అనాసక్తత కమర్షియల్ ఆదాయం కోసం రైల్వే అధికారులు డీబీఎఫ్‌వోటీ విధానంలో టెండర్లు పిలిచారు. కానీ, కాంట్రాక్టు సంస్థలు తమకు లాభసాటిగా ఉంటుందా? అన్న ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రైల్వే అధికారులు ఒకవైపు రీడెవలప్‌మెంట్ టెండర్లు పిలిచి, మరోవైపు రైల్వే స్టేషన్‌ను ఐసోలేట్ చేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటుండటంతో కాంట్రాక్టర్లకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాయనపాడు శాటిలైట్ రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయడంతోపాటు అమరావతి రైల్వేలైన్‌ను ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మీదుగా తీసుకెళ్తుండటం, మచిలీపట్నం–రేపల్లె రైల్వేలైన్ ప్రతిపాదన ఉండటం, గుణదలను కూడా శాటిలైట్ రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేస్తుండటం వంటి కారణాల వల్ల రానున్న రోజుల్లో విజయవాడ రైల్వేస్టేషన్ ఐసోలేట్ అయ్యే ప్రమాదం ఉందన్న భావన కాంట్రాక్టు సంస్థల్లో ఉన్నట్టు తెలుస్తోంది. రూ.611 కోట్లు వెచ్చించి స్టేషన్‌ను పునర్ నిర్మిస్తే రైల్వేస్టేషన్ ప్రాభవం, ప్రాధాన్యత తగ్గిపోతే నష్టపోవాల్సి ఉంటుందన్న ఆలోచనలో కాంట్రాక్టు సంస్థలు ఉన్నట్టుగా సమాచారం. తమకున్న అనుమానాలు నివృత్తి చేసుకుంటున్నప్పటికీ సంతృప్తిగా లేరని తెలుస్తోంది. ఈ కారణంగానే టెండర్లలో పాలు పంచుకోవటానికి ఆసక్తి చూపించడం లేదని సమాచారం. దీంతో రైల్వే అధికారులు టెండర్లను వాయిదా వేస్తూ వస్తున్నారు.

## ఏపీ స్కూలు వెల్వెల్నెస్' ప్రోగ్రాంకు విశేష స్పందన



**మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యల్లో భాగంగా ఆన్‌లైన్ వేదికగా కూటమి ప్రభుత్వం కొత్త ఒరవడి సృష్టించింది. దేశంలోనే తొలిసారిగా 13–19 ఏళ్ల మధ్య ఉన్న కౌమార విద్యార్థుల కోసం ఇటీవల ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ స్కూలు హెల్త్ అండ్ వెల్‌నెస్ ప్రోగ్రాం డిజిటల్ పోర్టల్‌కు విశేష స్పందన లభిస్తోంది. బాలబాలికలు.. ముఖ్యం గా వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండడం, లింగ సమానత్వం తదితర అంశాలపై స్వీయ విధానం (సెల్ఫ్ లెర్నింగ్)లో నేర్చుకునేలా ఆరోగ్యశాఖ 'ఏపీఎస్‌హెచ్‌డబ్ల్యూపీ'పేరిట కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి సత్యకుమార్ శుక్రవారం తెలిపారు. ఈ పోర్టల్‌లో 11ప్రధాన అంశాల సమాచారాన్ని అందుబాటు లో ఉంచినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యం, మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత సంబంధాలు ఎలా ఉండాలి? నైతిక విలువలు – ప్రాధాన్యం, పౌష్టికాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలపై 15 నిమిషాల్లోపు ఉండేలా వీడియోలను తెలుగు, ఆంగ్ల భాషల్లో సిద్ధం చేశారు. సీఎం చంద్రబాబు ఆలోచనల నుంచే ఈ పోర్టల్ ఉద్భవించిందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు. ఇప్పటి వరకూ 36,297 మంది విద్యార్థు లు పోర్టల్ ద్వారా కొత్త విషయాలు తెలుసుకున్నారని, వీరిలో 75 శాతం మంది బాలికలు ఉన్నారని చెప్పారు. పోర్టల్‌లో ప్రతి ఈ మాడ్యూల్ నుంచి ప్రశ్న–జవాబు రూపంలో క్విజ్‌లో పాల్గొన్నవారికి ప్రతిభ ఆధారిత సర్టిఫికెట్లు ఆటోమెటిగ్గా జారీ అవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధచూపాలని, పేరు, మొబైల్ నంబరు, మెయిల్ ఐడీతో లాగిన్ అవ్వవచ్చని సూచించారు.

## ఏపీలో ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు నయా రూల్స్.. తప్పక పాటించాల్సిందే




**అమరావతి, మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా శాఖ కొత్త నిబంధనలు విడుదల చేసింది. ఈ నిబంధనల ప్రకారం కోచింగ్ సెంటర్లు రోజుకు గరిష్ఠంగా 5 గంటలు మాత్రమే తరగతులు నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖ స్పష్టం చేసింది. పాఠశాలలు, కాలేజీలు నడిచే సమయంలో, సెలవు రోజుల్లో కోచింగ్ తరగతులు నిర్వహించకూడదని పేర్కొంది. విద్యార్థులకు వారానికి ఒక రోజు(ఆదివారం) తప్పనిసరి సెలవు ఇవ్వాలనే నిబంధనను విధించింది. విద్యార్థి మధ్యలో కోర్సు మానేస్తే, మిగిలిన రోజుల ఫీజును తిరిగి చెల్లించాలని తెలిపింది. అలాగే విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను కోచింగ్ సెంటర్లు తమ వద్ద ఉంచుకోకూడదని స్పష్టం చేసింది. 50 మందికి పైగా విద్యార్థులు ఉన్న సెంటర్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘిస్తే మొదటిసారి రూ.50 వేలు జరిమానా, రెండవసారి రూ. లక్ష జరిమానా విధించనున్నారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ఎస్పీ, డీఈవోలతో కమిటీని ఏర్పాటు చేయనున్నారు.

## ఏపీలో పెట్రోలు, డీజిల్ కొరత లేదు

**వంటగ్యాస్ కోసం ప్యానిక్ బుకింగ్‌తో సమస్యలు: సీఎం**

**పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం**

**పీఎన్‌జీ కనెక్షన్లను ప్రోత్సహిస్తున్నాం**

**ప్రధాని వీడియోకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు**



**మార్చి 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోలు, డీజిల్ కొరత లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం కారణంగా తలెత్తిన పరిస్థితులపై శుక్రవారం సాయంత్రం ప్రధాని మోదీ దేశంలోని అందరు సీఎంలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో ఇంధన పరిస్థితిని వివరించారు. ఎల్‌పీజీ సరఫరాపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్యానిక్ బుకింగ్‌తో సమస్యలు వస్తున్నాయని ప్రధానికి తెలిపారు. రాష్ట్రంలో పీఎన్‌జీ కనెక్షన్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. సప్లయ్ చైన్ దెబ్బతినకుండా అన్ని చర్యలూ చేపట్టామని తెలిపారు. పెట్రోలు, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపు ప్రత్యక్షంగా ప్రజలకు లబ్ధి కలిగించకపోయినా చమురు కంపెనీలకు ఊరట కలిగిస్తుందని.. తద్వారా అవి ప్రజలపై భారం మోపకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు.

మిషన్ కర్మయోగిలో ఏపీ సత్తా

'మిషన్ కర్మయోగి'లో రాష్ట్రం జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలిచిందని సీఎం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాల పెంపునకు ఉద్దేశించిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ఉద్యోగులు కోటి పైచిలుకు కోర్సులను పూర్తి చేయడంపై ఆయన స్పందించారు. టెక్నాలజీ ఆధారిత శిక్షణతో పాలనలో మెరుగైన ఫలితాలు లభిస్తాయన్నారు. ఏప్రిల్ 2 నుంచి 8 వరకు నిర్వహించే 'సాధన సప్తాహ్' కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ పాల్గొనాలని పిలుపిచ్చారు. ఎన్డీయేదిప్రజాపక్షమని మరోసారి నిరూపణ కష్టకాలంలోనే అసలైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్రోలు, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'దేశానికి సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని, అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతున్నా భారత్‌కు బలమైన నాయకత్వాన్ని అందిస్తున్నారు. ఎక్సైజ్ సుంకా ల తగ్గింపు.. ప్రజలపై భారం తగ్గించే ప్రజాహిత చర్య. ఇతర దేశాలు ధరలు పెంచుతుంటే భారత్ మాత్రం ప్రజల పక్షాన నిలిచింది. ఎన్డీయే ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించుకుంది' అని పేర్కొన్నారు. పెట్రోలు, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను తగ్గించిన ప్రధానికి మంత్రి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజాసంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని ఆయన పేర్కొన్నారు.

క్రైం కౌంటర్ సినిమా

ఆదివారం 29 మార్చి 2026



## కృష్ణ కెరీర్ మలుపు తిప్పిన సినిమా..

తెలుగు సినీరంగంలో ప్రయోగాలకు, సాహసానికి మారుపేరుగా నిలిచారు సూపర్ స్టార్ కృష్ణ. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేశారు. తెలుగులో తొలి జేమ్స్ బాండ్ సినిమా గూఢచారి 116 చిత్రంతో రికార్డ్స్ సృష్టించారు. అలాగే టాలీవుడ్ ఇండస్ట్రీలో మొదటి కౌబాయ్ సినిమా మోసగాళ్లకు మోసగాడు.. ఫస్ట్ స్కోప్ చిత్రం అల్లూరి సీతారామరాజు వంటి చిత్రాలను అందించిన ఘనత ఆయనకు తగ్గుతుంది. అలాగే తొలి తెలుగు 6 ట్రాక్ స్టీరియో ఫోనిక్ సౌండ్ తో కృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమా గురించి మీకు తెలుసా.. ? ఆ మూవీ కృష్ణ కెరీర్ మలుపు తిప్పింది. 1986 మార్చి 21న విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా విడుదలై ఇప్పటికీ 40 సంవత్సరాలు పూర్తి చేసుకుందిమనం మాట్లాడుకుంటున్న మూవీ పేరు సింహాసనం. కథ విషయానికి వస్తే.. దశార్ణ రాజ్య సైన్యాధిపతి విక్రమసింహ (కృష్ణ) శక్తి సామర్థ్యాలను గుర్తించిన రాజు క్షేమేంద్ర భూపతి అతడికి భవానీ ఖడ్గాన్ని బహుమతిగా అందిస్తాడు. కానీ యువరాణి అలకనందాదేవి (జయప్రద) విక్రమసింహను ప్రేమిస్తుంది. కానీ తర్వాత ఆ రాజ్య మంత్రి భేరుండ శ్(ప్రభాకర్ రెడ్డి) కుట్రతో విక్రమసింహ రాజ్య బహిష్కరణకు గురవుతాడు. తర్వాత విక్రమసింహ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది.. ? తిరిగి రాజ్యంలోకి ఎలా అడుగుపెట్టాడు? అనేది సినిమా.

దాదాపు 40 ఏళ్ల క్రితం విడుదలైన ఈ సినిమా మొదటి వారంలోనే రూ. 1. 5 కోట్లకు పైగా వసూలు చేసింది. విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ వంటి కేంద్రాలలో 100 రోజులకు పైగా ఆడింది. అలాగే మద్రాసులో శతదినోత్సవం జరుపుకున్న మొదటి తెలుగు సినిమా ఇదే. అప్పట్లో ఈ సినిమాకు భారీ స్పందన రావడంతో థియేటర్ పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. రద్దీ నియంత్రణ కోసం దారులు మళ్లించారు. ఇక విజయవాడలోని కొన్ని థియేటర్ల వద్ద 144 సెక్షన్ సైతం విధించాల్సి వచ్చింది. సినిమా టికెట్ ఉంటేనే వీధిలోకి అనుమతించే పరిస్థితి వచ్చిందంటే.. అప్పట్లో ఈ సినిమాకు వచ్చిన క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఒక సినిమా కోసం 144 సెక్షన్ అమలు చేయడం అదే మొదటిసారి.



## అలా బురదలో పడేసినా మొలకెత్తుతది.. లెక్కలేనన్ని బెనిఫిట్స్..

వాము ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. దీనితో పలు సమస్యలను దూరం చేసుకోవచ్చు.. వాము ఆకు, దీనిని సాధారణ వాడుక భాషలో కర్పూరవల్లి, ఇండియన్ బోరేజ్, కంట్రీ బోరేజ్, ఇండియన్ మింట్ వంటి అనేక పేర్లతో పిలుస్తారు. ఇది మనందరికీ బాగా పరిచయమైన, సులభంగా లభించే ఒక ఔషధ మొక్క. నిజానికి, దీనిలో అపారమైన ఔషధ గుణాలు ఉన్నాయని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. వాము ఆకు (ూాయిఝఱఅ ాఝజవం) లో విటమిన్ ూా, జ, సెలీనియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్లతో కూడిన అద్భుతమైన ఔషధ గుణాలున్నాయని.. దీనిని తీసుకుంటే చాలా మంచిదని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. వాము ఆకు శ్రమక, కఫ, వాత సంబంధిత వ్యాధులకు అద్భుతమైన పరిష్కారం చూపుతుంది. దీని ఆకు రసాన్ని నేరుగా ఔషధంగా చాలా వరకు ఉపయోగించుకోవచ్చు. దీనిని తరచుగా అలంకరణకు, వంటకు ఉపయోగిస్తుంటారు. దీని ఆకు కొద్దిగా వగరుగా, ఘాటుగా రుచిగా ఉంటుంది.. దీని వలన ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. ఇంట్లో చిన్నపిల్లలకు గానీ, కుటుంబ సభ్యులకు గానీ వచ్చే అనేక చిన్నపాటి రోగాలను ఎటువంటి ఇతర మందులు లేకుండా కేవలం వాము ఆకును ఉపయోగించి తగ్గించుకోవచ్చు.

ఈ మొక్క శరీరానికి వేడిని ఉత్పత్తి చేస్తుంది. వాము ఆకు వాసన మాత్రమే వాము వలె ఉంటుంది కానీ, వాము వేరే జాతి మొక్క నుండి వస్తుంది. వాము ఆకు మొక్క ఆకు మందంగా, మెత్తగా, బలహీనంగా ఉంటుంది. ఇది నీరు లేకపోయినా చక్కగా బ్రతుకుతుంది.. సుమారు మూడు అడుగుల వరకు పెరుగుతుంది. దీనికి వేరు కూడా అవసరం లేదు, ఎక్కడైనా సులభంగా పెరుగుతుంది. వాము రైస్, బజ్జీలు, చట్నీ, చారు వంటి వంటకాలు కూడా దీనితో చేసుకోవచ్చు.

వాము ఆకు ప్రధాన ఆరోగ్య లాభాలు:

దగ్గు నివారణ: దగ్గు వచ్చినప్పుడు కొన్ని ఆకులను కొద్దిగా ఉప్పుతో కలిపి తీసుకుంటే త్వరగా ఉపశమనం లభిస్తుంది. చిన్న పిల్లల దగ్గుకు ఐదు ఆకులను ఉప్పుతో కలిపి ఇస్తే మంచి ఫలితం ఉంటుంది.

జీర్ణక్రియ మెరుగుదల: చిన్నచిన్న నొప్పులు, అజీర్తి, కీళ్ల నొప్పులు వంటి సమస్యలకు ఈ మొక్కను ఉపయోగించవచ్చు. దీనికి ఆకలిని పెంచే గుణం ఉంది. తద్వారా ఆకలి, జీర్ణ0శక్తి మెరుగుపడతాయి.

జ్వరం, జలుబు, అలర్జీలు: 10 ఎశ్రీ ఆకు రసాన్ని తేనెతో కలిపి తీసుకుంటే జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పి, అలర్జీలు తగ్గుతాయి.

అంతర్గత శుద్ధి: ఇది నీళ్ల విరేచనాలకు కూడా చక్కగా పనిచేస్తుంది. కడుపులో ఉండే



సూక్ష్మ క్రిములను, నులిపురుగులను చంపే గుణం దీనికి ఉంది. నులిపురుగులు ఉన్నప్పుడు ఆకు రసాన్ని వేడి నీటితో కలిపి తీసుకుంటే అవి బయటకు వచ్చేస్తాయి.

మూత్రపిండాలు, గుండె ఆరోగ్యం: మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి, హృదయ సంబంధిత జబ్బులు ఉన్నవారికి ఇది చాలా అద్భుతంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

స్త్రీల ఆరోగ్యం: పీరియడ్స్ సరిగ్గా రాని మహిళలకు వాము, మిరియాల పొడిని వేయించి పటిక బెల్లంతో కలిపి తీసుకుంటే పీరియడ్స్ క్రమబద్ధీకరించబడతాయి. కడుపులోని వ్యర్థాలు బయటకు వస్తాయి.

మొలల వ్యాధి: ఆకు రసాన్ని జ్యూస్ రూపంలో తీసుకుంటే రక్త మొలల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే, రక్తం కారని మొలలకు మాత్రమే ఇది మంచిది. రక్తం కారే స్థితిలో ఉన్న మొలలకు దీనిని వాడటం అంత మంచిది కాదు.

వాము మొక్కను ఎలా పెంచుకోవాలి..

వాము ఆకును ఇంట్లో పెంచుకోవడం ద్వారా ఒక విలువైన ఔషధ మొక్కను కలిగి ఉన్నట్లు అవుతుంది. పెద్దలు దీనిని చిన్న పిల్లలకు, పెద్దలకు సంజీవనిగా చెబుతుంటారు.

ఎన్నో ఔషధ గుణాలున్న వాము మొక్కను ఇంట్లో సులభంగా పెంచుకోవచ్చు.. దీనిని కుండీలో లేదా నేల మీద, కొమ్మ ద్వారా సులభంగా నాటుకోవచ్చు. తక్కువ నీరు, ఎక్కువ ఎండ అవసరమయ్యే ఈ మొక్క, నిత్యం ఆకులు ఇస్తూ పలు సమస్యలను తగ్గిస్తుంది. వాము ఆకుల రసాన్ని లేదా.. మరిగించి ఆ నీటిని తీసుకోవచ్చు..

## ఉదయం ఖాళీ కడుపుతో కాఫీ తాగడం మంచిదా?



చాలామందికి ఉదయం తమ రోజును కాఫీతో ప్రారంభించడం అలవాటు. ఎందుకంటే కాఫీ తక్షణ శక్తి, తాజాదనాన్ని అందిస్తుంది. ఇందులో ఉండే కెఫీన్ మెదడును ఉత్తేజపరుస్తుంది, మేల్కొనడానికి, పని చేయడానికి ప్రేరేపిస్తుంది. అలసటభరితమైన జీవనశైలి, ఉదయం పని ప్రారంభించడం వంటి కారణాల వల్ల చాలా మంది అల్పాహారానికి ముందే కాఫీ తాగుతారు.

ఖాళీ కడుపుతో కాఫీ తాగితే సమస్యలు

ఉదయం ఖాళీ కడుపుతో కాఫీ తాగితే శరీరంపై ప్రభావం పడుతుంది. ఎందుకంటే ఖాళీ కడుపులో కెఫీన్, ఆమ్ల పదార్థాలు వేగంగా పనిచేస్తాయి. ఇది ఒత్తిడి హార్మోన్లను పెంచి శరీర సమతుల్యాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల, కాఫీ తాగిన తర్వాత కొందరికి ఆందోళన, చంచలత్వం, గుండె వేగంగా కొట్టడం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

డాక్టర్ అనామిక గౌర్ (మాజీ డైటీషియన్, +ుదీ హాస్పిటల్, ఢిల్లీ) తెలిపినట్టుగా.. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం కడుపులో మంట, అసౌకర్యం, జీర్ణ సమస్యలు, గ్యాస్ లేదా ఎసిడిటీకి దారితీస్తుంది. అలాగే, రక్తంలో చక్కెర స్థాయిలలో హెచ్చుతగ్గులు, నిద్ర సమస్యలు, రోజంతా అలసట ఏర్పడే అవకాశం ఉంటుంది.

ఉదయం కాఫీ తాగే సరైన పద్ధతి

లేవగానే మొదట ఒక గ్లాస్ నీళ్లు తాగండి.

ఆ తర్వాత తేలికపాటి అల్పాహారం తీసుకోండి.

రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల కాఫీ మాత్రమే తాగడం సరిపోతుంది.

ఎక్కువ స్ట్రాంగ్ కాఫీ తాగకండి, చక్కెర పరిమితం చేయండి.

కడుపు లేదా నిద్ర సమస్యలుంటే, కాఫీ సమయం, పరిమాణం గురించి వైద్యుడిని సంప్రదించండి.

కాఫీకి ప్రత్యామ్నాయాలు

ఉదయం శక్తి కోసం నిమ్మరసం, హెర్బల్ టీ, గ్రీన్ టీ ప్రయత్నించండి.

కొబ్బరి నీళ్లు లేదా గోరువెచ్చని నీరు కూడా మంచివి.

తేలికపాటి వ్యాయామం, యోగా శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.

ఈ అలవాట్లతో, అధిక కెఫిన్ తీసుకోకపోయినా, రోజంతా చురుకుగా, ఉత్సాహంగా ఉండవచ్చు.

## పీఎస్ఎల్2026: పాకిస్థాన్‌కు మరో ఘోర అవమానం!

స్పోర్ట్స్ డెస్క్: పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026లో చిత్రవిచిత్ర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మార్చి26న ఈ లీగ్ ప్రారంభం కాగా.. అంతకంటే ముందు అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటికే పలువురు విదేశీ ప్లేయర్లు పీఎస్ఎల్‌ను వీడి.. ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. దీన్ని పాక్ అవమానంగా ఫీలై.. పీఎస్ఎల్‌ను వీడిన ప్లేయర్లపై చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు దిగింది. ఇదే సమయంలో పాక్‌కు మరో ఘోర అవమానం జరిగినట్లు తెలుస్తోంది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..

ఏమాత్రం అవకాశం దొరికినా పీఎస్ఎల్‌ను వీడి.. ఐపీఎల్‌లో చేరడానికి చాలా మంది విదేశీయ ఆటగాళ్లు వెనుకాడటం లేదు. జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ(దీశ్రీవంంఱఅస్త్ర వీబఓఝతీఝఝఱఱ) పీఎస్ఎల్‌ను వీడి ఐపీఎల్‌లో కేకేఆర్ జట్టులో చేరగా.. శ్రీలంక కెప్టెన్ దాసున్ షనక సైతం ఇదే బాటలో నడిచాడు. తాజాగా ఈ జాబితాలో కామెంటేటర్లు కూడా చేరినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ నిక్ నైట్ తొలుత పీఎస్ఎల్ కామెంట్రీ ప్యానెల్‌లో ఉన్నాడు. తాజాగా అతడి పేరు ఐపీఎల్ 2026 కామెంట్రీ ప్యానెల్‌లో కనిపిస్తుంది. దీంతో ఇప్పుడు కామెంటేటర్లు కూడా పీఎస్ఎల్ వీడి ఐపీఎల్‌తో జట్టు కడుతున్నారని క్రీడా నిపుణులు అంటున్నారు. స్టార్ స్పోర్ట్స్ ఐపీఎల్ కామెంట్రీ ప్యానెల్‌లో భారత దిగ్గజాలు సునీల్ గావస్కర్,






రవిశాస్త్రి, వీరేంద్ర సెహ్వాగ్, అనిల్ కుంబ్లే, రవిచంద్రన్ అశ్విన్ తదితరులతో కలిసి నిక్ నైట్ సందడి చేయనున్నాడు. ఇక పీఎస్ఎల్‌ను వీడిన జింబాబ్వే పేసర్ ముజరబానీ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో, శ్రీలంక ఆటగాడు షనక రాజస్తాన్ రాయల్స్ జట్టులో చేరారు. అలానే ఆస్ట్రేలియా పేసర్ స్పెన్సర్ జాన్సన్ నాథన్ ఎల్లిస్ స్థానంలో సీఎస్‌కేలోకి వచ్చాడు. ఓవైపు పశ్చిమాసియా యుద్ధ ప్రభావం వల్ల స్టేడియంలో ప్రేక్షకులు లేకుండానే మ్యాచ్‌లే నిర్వహిస్తున్న పీసీబీకి.. ఆటగాళ్లు, కామెంటేటర్లు అర్ధాంతరంగా వెళ్లిపోవడం తలనొప్పిగా మారింది. ఇలా పాకిస్థాన్‌కు దెబ్బ మీద దెబ్బలు తగులుతున్నాయని క్రీడా పండితులు అభిప్రాయపడుతున్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రేక్షకులు లేకుండానే పీఎస్ఎల్ మ్యాచ్‌లు జరుగుతోన్న సంగతి తెలిసిందే.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In